సాక్షి

# మెట్రోరైల్ భవన్‌లో వైద్య శిబిరం



సాక్షి, సిటీబ్యూరో: తెలంగాణ ప్రజాపాలన – ప్రజా విజయోత్సవాల సందర్భంగా బేగంపేట్‌లోని మెట్రో రైల్ భవన్‌లో ఉచితవైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రోరైల్ లిమిటెడ్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కిమ్స్–సన్‌షైన్ హాస్పిటల్ వైద్య బృందం సహకారంతో దీన్ని నిర్వహించారు. మెట్రో రైల్ సంస్థ అధికారులు, సిబ్బంది ఈ శిబిరంలో పాల్గొన్నారు. డాక్టర్లు కంటి, దంత వైద్య పరీక్షలతో పాటు సాధారణ వైద్య పరీక్షలు చేశారు. హెచ్ఎంఆర్ఎల్ సీనియర్ అధికారులు పాల్గొన్నారు.